TIMES OF VARTHA (11-07-2025)12_times of varha main (13-2).qxd 7/11/2025 6:56 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 11 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 348 పేజీలు 08 వెల : 6/-


# బిసి కోటాకు ఆర్డినెన్స్

- 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణ
- స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు
- వచ్చే ఏడాది మార్చిలోపు లక్ష ఉద్యోగాలు భర్తీ
- గోశాలల ఏర్పాటు, నిర్వహణపై కొత్త పాలసీ
- రెండు విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా
- మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు
- మళ్లీ 25న క్యాబినెట్ భేటీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిసిలకు42% రిజర్వేషన్‌లను అమలు చేయాలని, ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగం గా రిజర్వేషన్‌లకు సంబంధించి పంచాయతీరాజ్ చట్టం 2018లో తీసుకొచ్చిన చట్టాన్ని త్వరలోనే సవరించాలని, దీంతోపాటు ఆర్డినె న్స్ ద్వారా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గురువారం సమావేశమైన కేబినెట్ తీ ర్మానించింది. దీంతోపాటు ఆధునిక గోశాలలను నిర్మించాలని, రెండు విద్యాసంస్థలను యూనివర్శిటీలుగా మార్చాలని ప్రభుత్వం ని ర్ణయించింది. వీటితో పాటు పలు అంశాలపై మంత్రివర్గం చర్చించింది. సుమారుగా నాలు గు గంటల పాటు వివిధ అంశాలను మంత్రివర్గం చర్చించడంతో పాటు ఈనెల 25వ తేదీ న మరోసారి కేబినెట్ భేటీని నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌లు సచివాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రివర్గ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కేబినెట్‌లో తీసుకు న్న నిర్ణయాలకు సంబంధించి ప్రతి మూడు నె లలకు ఒకసారి చర్చించాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు. దేశానికి ఆదర్శంగా రాష్ట్ర కేబినెట్ నిలిచిందని వారు పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం విస్మరించినా రాష్ట్రంలో కులగణన చేస్తామని చెప్పి దానిని విజయవంతంగా చేశామని మంత్రులు తెలిపారు. నాడు కామారెడ్డి బహిరంగ సభలో చెప్పినట్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 42 శాతం బిసిలకు రాజకీయంగా రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చామని దాని ఆధారంగా కులగణన ల సర్వే చేసి 42శాతం రిజర్వేషన్‌ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదం చేసుకొని, గవర్నర్ ఆమోదానికి పంపించి చిత్తశుద్ధి నిరూపించుకు న్నామని మంత్రులు తెలిపారు. కేబినెట్ సమావేశంలో అడ్వకేట్ జనరల్ సలహా లు, సూచనలు తీసుకొని భవిష్యత్‌లో చిక్కులు రాకుండా, బిసిలకు 42శాతం రిజర్వేషన్‌లను అమలు చేసి స్థానిక సంస్థలకు పోవాలని కేబినెట్‌లో నిర్ణయించినట్టు వారు తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తశుద్ధితో న్యాయ నిపుణుల సలహాలు తీసు కొని, ఇచ్చిన మాట ప్రకారం 42శాతం బిసి సోదరులకు రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా మన్నారు. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని కేబినెట్ తీర్మానించిందన్నారు. బిసిల రిజర్వేషన్‌లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ ఎన్నికలకు, ఎంపిటిసి ఎన్నికలకు మండలం యూనిట్ గా, ఎంపిపి, జడ్పీటిసి ఎన్నికలకు జిల్లా యూనిట్ గా, జడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణించనున్నట్టు వారు తెలిపారు. రెండు విద్యాసంస్థలను యూనివర్శిటీలుగా మార్చాలని నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు. దేశవ్యాప్తంగా పేరున్న అమిటీ విద్యాసంస్థ, సెంటినరీ రిహాబిటేషన్ విద్యాసంస్థలను యూనివర్శిటీలుగా మార్చేందుకు కేబినెట్ ఆమోదించిందని వారు పేర్కొన్నారు. ఎయిమిటీ విద్యాసంస్థలో రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు 50శాతం సీట్లు కేటాయించాలన్న నిబంధనను విధించామని మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. వచ్చే కేబినేట్ సమావేశంలోపు కమిటీ తమ నివేదికను అందించాలని ఈ కమిటీకి గడువు నిర్ణయించిందని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 306 గోశాలలు ఉన్నాయని, ఆ గోశాలల్లో స్థలం తక్కువగా ఉందని, గోవులు ఎక్కువగా ఉన్నాయని వాటికి సరైన సౌకర్యాలు లేవని ఈ నేపథ్యంలోనే ఆధునిక గోశాలలను నిర్మించాలని నిర్ణయించామని, వాటికోసం స్థల సేకరణ చేయాలని కేబినెట్‌లో నిర్ణయించామని మంత్రులు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పశుసంవర్థక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను కొత్తగా నిర్మించే గోశాల డిజైన్‌లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించినట్టు మంత్రులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో ఆధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు.

### మార్చిలోపు లక్ష ఉద్యోగాలు

మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రులు తెలిపారు. ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, వాటితో పాటు మరో 17,084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నాయని, కొత్తగా 22,033 ఉ ద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం చర్చించిందని వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల రెండు కొత్త మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పడ్డ జిన్నారం, ఇంద్రీశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని వారు తెలిపారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన మిగతా 8లో..

## ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు

### కోడింగ్‌పై దాని ప్రభావం ఉండదు

### మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకులు బిల్‌గేట్స్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పలు ఐటీ కంపెనీలు కూడా ఏఐను వినియోగిస్తున్నాయి. ఫలితంగా తమ ఉ ద్యోగాలు కోల్పోతామేమోనన్న ఆందోళన, అభద్రత ఉద్యోగుల్లో తీవ్రంగా పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐతో భర్తీ చేస్తున్నాయి. ఉ ద్యోగుల్లో ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ ఐటీ ఉద్యోగులకు ఊరట కలిగించేలా కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే వందేండ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని ఆయన చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధ(ఏఐ) అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని ఆయన చెప్పారు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అన్నారు. "ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటివ్‌గా పరిష్కరించాల్సి ఉ ంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం.

## శాసనసభ ప్రోరోగ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

శాసనసభ, శాసనమండలిని ప్రోరోగ్ చేస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. ఈ మేరకు జీఓ నెంబర్ 27 పేరుతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రోరోగ్ చేయడం వల్ల అసెంబ్లీ సమావేశాలు తాత్కాలికంగా నిలిచిపోతాయి. ప్రోరోగ్ తరువాత అసెంబ్లీని తిరిగి సమావేశపరచడానికి కొత్త నోటిఫికేషన్ అవసరం ఉంటుంది. ప్రభుత్వం కొత్త సమావేశాల తేదీని ప్రకటిం చాల్సింటుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపడంతో దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు అనుగుణంగా అసెంబ్లీ ప్రొరోగ్ చేశారు. త్వరలోనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ చేస్తారు. అలాగే హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం పూర్తి చేయాల్సింది.



## భారతదేశ పటంలో తెలంగాణకు చోటు లేదా?

- ఏపీ బీజేపీ అధ్యక్షుడు ఆ రాష్ట్ర మంత్రి లోకేశ్‌కు ఇచ్చిన దేశ పటంలో తెలంగాణ లేదేం?
- ఇది బీజేపీ విధానమా?.. ప్రధాని స్పందించాలి: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



భారతదేశ చిత్రపటంలో తెలంగాణకు చోటు లేదా? తెలంగాణను తొలగించడంలో మీ ఉద్దేశం ఏంటి? అని బీజేపీ నేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఆ రాష్ట్ర మంత్రి లోకేశ్‌కు ఇచ్చిన భారతదేశ పటంలో తెలంగాణ లేకపోవడంపై గురువారం ఎక్స్‌లో కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లోకేశ్‌కు బహుమతిగా ఇచ్చిన చిత్రపటంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను మాత్రమే చూపించడం దారుణమన్నారు. ఇది పూర్తిగా అనుచితమని, ఇది బీజేపీ అధికారిక అభిప్రాయమా? అని కేటీఆర్ ప్రధాని మోదీని ప్రశ్నించారు. తెలంగాణను భౌగోళికంగా గుర్తించకపోవడంపై ప్రధాని సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాలు, రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలను అగౌరవపర్చడం తగదని పేర్కొన్నారు. పొరపాటైతే, తెలంగాణ ప్రజలను అపహాస్యం చేసినందుకు గాను బీజేపీ నాయకత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## కల్తీ కల్లుకు మరో ఇద్దరు బలి

- ఎనిమిదికి పెరిగిన మృతుల సంఖ్య
- మరో 35 మందికి వివిధ ఆస్పత్రుల్లో వైద్యం
- నలుగురి అరెస్టు.. రెండు దుకాణాల సీజ్
- ఘటనపై ఆగస్టు 20లోగా నివేదిక ఇవ్వాలని హెచ్‌ఆర్సీ ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మరో ఇద్దరు మహిళలు మరణించారు. హైదరాబాద్‌లోని ఈఎసఐ ఆస్పత్రిలో నర్సమ్మ (54), నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో సింగనమోని వెంకటమ్మ (65) మృతి చెందా రు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. హైదరాబాద్, షంషీగూడలోని సాయిచరణ్ కాలనీకి చెందిన నర్సమ్మ (54) ఈఎసఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించింది. వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలానికి చెందిన సింగనమోని వెంకటమ్మ (65) హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీలో తన చిన్న కుమార్తె ఇంట్లో రెండు నెలలుగా ఉంది. ఆది, సోమవారాల్లో కేపీహెచ్‌బీ కాలనీలో కల్లుతాగి అస్వస్థతకు గురైన వెంకటమ్మ చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూలులో ఉన్న కుమారుడు దగ్గరకు వెళ్లింది. బుధవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన వెంకటమ్మ.. అదే రోజు రాత్రి మరణించింది. ఈ మేరకు నాగర్ కర్నూల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, కల్తీ ఘటనలో మరో 35 మంది హైదరాబాద్‌లోని వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్టు సమాచారం. ఘటన నేపథ్యంలో కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని కల్లు కాంపౌండ్‌లను తనిఖీలు చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు నలుగురిని అరెస్టు చేశారు. హైదర్‌నగర్‌లోని హెచ్‌ఎంటీ హిల్స్, మిగతా 8లో..

TIMES OF VARTHA (11-07-2025)12_times of varha main (13-2).qxd 7/11/2025 6:56 AM Page 2



## "ఆయిల్ పామ్ రైతులకు బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేత"



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా గురువారం బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేశారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతులకు ప్రీ యునిక్ కంపెనీ తరపున ఈ పత్రాలను అందించారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5600 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని, ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చేతికి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జి. వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# "మీ హామీలపై చర్చిద్దాం రండి"

**సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్**

**ఏపీలో కలిపిన ఐదు గ్రామాలు వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్**

**ఏపీ సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ**

**తెలంగాణ జాగృతిలో చేరిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీఐటీయూ కార్యదర్శి వీరన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. పదే పదే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రంకెలు వేస్తున్నారని, డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని, మేం మహిళలు అందరం మీ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వస్తాం.. మహిళలకు నెలకు రూ.2,500 ఎందుకు ఇస్తలేరో చర్చ చేద్దాం. కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ కింద తులం బంగారం ఇస్తలేరో,ఎందుకు పింఛన్లు పెంచడం లేదో చర్చిద్దాం అని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన తెలంగాణ జాగృతి విస్తృత సమావేశంలో సీపీఎం జిల్లా నాయకుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీరన్న తన అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఆయనకు తెలంగాణ జాగృతి కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం



రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి విస్మరిస్తోందని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్లు సాధకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతిని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పరుస్తున్నామని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పరిపాలన కుంటుపడిందని, సంపూర్ణ రైతు రుణ మాఫీ కాలేదనీ, ప్రజా సమస్యలపై చర్చకు రమ్మంటే సీఎం పారి పోయారని మండిపడ్డారు. ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి మాట తప్పారని తెలిపారు. సింగరేణిని రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదనీ, సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు రావడం లేదని ప్రస్తావించారు. సింగరేణి బొగ్గు గనులను ప్రయివేటుపరం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి, అసమర్థ ముఖ్యమంత్రి అనే బిరుదు ఇచ్చామని చెప్పారు. మహిళల



పక్షాన జాగృతి పోరాటం చేస్తుందనీ స్పష్టం చేశారు. కొత్తగూడెం జిల్లా అంటే పరిశ్రమలు ఉండే జిల్లా. ఐటీసీలో కాలుష్యం లేకుండా పరిశ్రమ యాజమాన్యం దృష్టి సారించాలని, స్పాంజ్ ఐరన్ కర్మాగారాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో తిరిగి కలపాలని కోరుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. భద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు ఆందోళనలో ఉన్నాయని, భద్రాచలం రాముడి భూములు పురుషోత్తపట్నంలో ఉన్నాయని, ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవ తీసుకోవాలని, తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం తర్వాత కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కు తుమ్మల ఐదు గ్రామ పంచాయతీలపై లెటర్ ఇచ్చారు. పురుషోత్తపట్నంలో ఉన్న రాముడి భూములను చూడటానికి వెళ్లిన రామాలయం ఈవోపై దాడి చేశారని, భద్రాచల రాముడు తెలంగాణ దేవుడని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆడబిడ్డ, బీసీ బిడ్డ భద్రాచలం రామాలయం ఈవో రమా దేవిపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ప్రకటించారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలోనే 70 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువుకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశంలో గురు శిష్యులు అనుబంధం ఎంతో గొప్పదని, తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల పైన గురువు ప్రభావం చాలా గొప్పగా ఉంటుందని,ఈ గురు పౌర్ణమి సందర్భంగా బీనోల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శారద.తనకు గురువు ఫిజికల్ డైరెక్టర్ నాంచారి శ్రీనివాస్ ను పీజీహెచ్ఎమ్ ఇళ్తేపు శంకర్ ఆధ్వర్యంలో సన్మా నిం చారు.ఈ కార్య క్రమంలో స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాయిబాబా,అబ్బయ్య,కుమార్,ప్రవీణ్,కల్పన పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్బుకు అధ్యక్షులుగా ఉన్న కలెక్టర్ ను క్లబ్ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్ నేతృత్వంలో కార్యదర్శి పి. స్వామి దాస్ తోపాటు కార్యవర్గ సభ్యులు డి. సాయిలు, కే. శరత్ కుమార్, డాక్టర్ జలగం తిరుపతిరావు, సి. సత్యనారాయణ, ఎం. దేవేందర్, క్లబ్ మేనేజర్ టి. సురేష్ వీరంతా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా క్లబ్ ను ఒకసారి సందర్శించాలని తాహెర్ బిన్ హమ్దన్ కలెక్టర్ ను కోరారు.

## జిజి కాలేజ్ అకాడమిక్ కోఆర్డినేటర్‌గా నహీదా బేగం, ఇంగ్లీష్ హెచ్వోడిగా దండు స్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ గా నహిద బేగం, ఆంగ్ల విభాగాధిపతిగా డాక్టర్ దండు స్వామిని నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణాధికారి వినయ్ కుమార్, చరిత్ర విభాగాధిపతి రమేశ్ గౌడ్, అకాడమిక్ అడిషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్, ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ రాజేశ్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ కమిటీలో వనమహోత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆవరణంలో వన మహోత్సవంలో సందర్భంగా గురువారం మొక్కలు నాటే నిర్వహించారు. తహసీల్దార్ విఠ్ఠల్, మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ మొక్కలను నాటారు.ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి ,సెక్రెటరీ భారతి, పిసిసి డెలిగేటెడ్ గంగా శంకర్, బోధన్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు శరత్ రెడ్డి,పాషా, దాము, సంజు రెడ్డి,అల్లే రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య,సలీం,రవిదాస్,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లింగేశ్వర ఆశ్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ధన్పాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మల్లారంలోని శ్రీ లింగేశ్వర ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి పూజ్యశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ గురూజీని దర్శించుకొని వారి ఆశీర్వాదాలను పొందారు. అనంతరం దత్త గుడి, నిరుకొండ హనుమాన్, పలు దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తాం అన్నారు. ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులే అని అన్నారు. సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః| గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటుగురువులను త్రిమూర్తులతో సమానంగా కొలవడం జరుగుతుందన్నారు. గురుపౌర్ణమి పర్వదినం గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని, సంస్కారాన్ని, ఆధ్యాత్మికతను విశ్వసించేవారి కోసం గొప్ప అనుభూతిని కలిగించే రోజు అని పేర్కొన్నారు.%ఎ%ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ శివునూరు, శ్రీధర్, సతీష్, బాబీ సింగ్, నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి లోని శ్రామిక భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల జేఏసీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపును జయప్రదం చేసిన జిల్లాలోని కార్మిక వర్గానికి టీయూసీఐ జిల్లా కమిటీ తరఫున విప్లవ జేజేలు తెలియజేస్తున్నామన్నారు. నిన్న దేశవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మందికి పైగా కార్మికులు సార్వత్రిక సమ్మెలో ఉత్సాహంగా పాల్గొని కార్మికశక్తిని తెలియజేశారన్నారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలని, పనిగంటల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీయూసీఐ జిల్లా కోశాధికారి పి. సాయరెడ్డి, జిల్లా నాయకులు కిరణ్, రవికుమార్ పాల్గొన్నారు.




# ఎస్ఎస్సి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థిని జూనియర్ కళాశాలలో చేర్పించాలి

**ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎస్ఎస్సి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థిని ఏ జూనియర్ కళాశాలలో చేరని విద్యార్థిని, విద్యార్థులు అందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేట్లుగా ప్రతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులందరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్ బోర్డు నుంచి వచ్చిన జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డెన్న మాట్లాడారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో పాస్ అయిన ప్రతి విద్యార్థిని, విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ఒడ్డెన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో రెండు రోజుల నుంచి పర్యటి స్తున్నారు. ప్రిన్సిపాల్ లు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్నిటిని సందర్శించి వివరాలను సేకరించాలని అన్నారు. ఏ విద్యార్థి ఎక్కడ చేరారు అనే సమాచారాన్ని తప్పని సరిగా సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇంకా ఏ కళాశాలలో చేరని విద్యార్థుల జాబితాను తయారు చేసుకుని వారందరినీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను పొందించుకొని ఇంటింటికి తిరిగి అడ్మిషన్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అడ్మిషన్ ల డేటా మొత్తం ఆన్లైన్ లో ఎప్పటికపుడు నిక్షిప్తం చేయడంతో పాటు, అడ్మిషన్ ల ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఒడ్డెన్న ప్రిన్సిపాల్ ల ను ఆదేశించారు. అడ్మిషన్ ల సంఖ్య పెంచడంతో పాటు వంద శాతం విద్యార్థుల హాజరు ఉండేట్లు కృషి చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. అడ్మిషన్లు అయిన ప్రతి విద్యార్థి యుడైస్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో త్వరలో ప్రిన్సిపల్ లు పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఒడ్డెన్న ఆదేశించారు.కళాశాలలో ఫర్నిచర్ ఇతర మరమ్మతులు నిమిత్తం ఇంటర్ బోర్డు మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ



సందర్భంగా పలువురు ప్రిన్సిపాల్ లు తమ కళాశాలలో సమస్యలను జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారికి తెలియజేశారు. సమావేశంలో జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు. అంతకుముందు ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న నిజామాబాద్ కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 11-07-2025


# ఐ.టి.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ, యువతీ యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐను సందర్శించారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు. వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ.టి.ఐ లలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ



శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణం గా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు. ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్, మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు, ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐ.టి.ఐ లలో ప్రవేశాలు పొంది, తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్ లు ఉన్నారు.

## ఆలయాలలో గురు పౌర్ణమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గురు పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బోధన్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, అందాపూర్ లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వారకా నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా లయాలంలో తెల్లవారు జామునుండి ప్రత్యేక పూజలు,స్వామివారికి అభిషేకము నిర్వహించారు. తదుపరి బాబాకు అలంకరణ చేపట్టారు.మధ్యాహ్న హారతి,సాయంత్రం సంధ్య హారతి,పల్లకి సేవ నిర్వహించారు. ఆలయానికి తరలివచ్చే భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ కులకర్ణి అశోక్ రావు, కోశాధికారి పబ్బ మురళి ఇతర కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం పాల్గొన్నానారు.

## కోటయ్య క్యాంప్, కోనాపూర్ లలో ఇందిరా మహిళా శక్తి సంబురాలపై కళాజాత



టైమ్స్ ఆఫ్ వార్త- నిజామాబాద్

వర్ని మండలం కోటయ్య క్యాంపు, కమ్మర్పల్లి మండలం కోనాపూర్ గ్రామాలలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమాలపై కళాజాత బృందాలు ప్రదర్శనలు నిర్వహించాయి.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా సాధికారత సంబురాలలో భాగంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధి కారి ఎన్.పద్మశ్రీల నేతృత్వంలో సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత,ఉచిత బస్సు ప్రయాణం,ఆరు గ్యారంటీల అమలు వాటిపై అవగాహన కల్పించారు.

## తాడుకోలులో బిజెపి నియోజకవర్గ స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో బిజెపి పార్టీ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల్లో కాషాయపు జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు, 420 వాగ్దానాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచే బాధ్యత భాజపా కార్యకర్తలదేన్నారు. ఈ సందర్భంగా తాడుకుల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిలు, బీరుగొండ, రాములు, రమేష్ తదితరులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా పురోహితులు రఘు, వేద ప్రకాష్, పుష్ప తదితరులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఎండల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోశెట్టి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, దొరబాబు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ



కన్వీనర్ శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, రూరల్ అధ్యక్షుడు శ్రీనివాస్ ,వర్ని మండల అధ్యక్షులు రమేష్, రుద్రూర్ మండల అధ్యక్షులు హరి, చందూర్ మండల అధ్యక్షుడు విట్టల్, శ్రీకాంత్, పోతంగల్ మండల అధ్యక్షులు హనుమాన్లు, బిజెపి సీనియర్ నాయకులు చిదుర సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, మోహన్ రెడ్డి, చిరంజీవి ,ఉమేష్ ,రాజు, శంకర్ ,గంగారాం ,మక్కన్న, సున్నం సాయిలు, సాయిలు, యోగి ,తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందుంటున్న న్యాయవాది శ్యామ్ బాబుకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రఖ్యాత న్యాయవాది శ్యామ్ బాబుకు ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ పదవి లభించిన సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం ప్రత్యేకంగా హాజరై శ్యామ్ బాబుకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సంద`ర్భంగా వారు మాట్లాడుతూ శ్యామ్ బాబు విద్యార్థి ఉద్యమం నుంచే ప్రజల సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చు కున్నారన్నారు. విద్యార్థి సంఘాల్లో పనిచేసిన అనుభవాన్ని నేడు న్యాయవాద వృత్తి లోనూ కొనసాగిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారన్నారు. ఆయనకు ఈ పదవి రావడం ఆనందంగా ఉందని,ఇలాగే ప్రజాసేవలో ముందుండాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాల్ సింగ్ ఠాకూర్, మైపాల్ పాల్గొన్నారు.

## బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ప్రధాన సలహాదారులు గుగ్లోత్ సురేందర్ అదేశానుసరంగా గురు పౌర్ణమి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం లో గురువారం రోజు ఉపాధ్యాయులకు సన్మానం చేసినట్లు ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..ప్రముఖ దేశ్ సేవక్మాల శెట్టి గారి ప్రోద్బలంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన సూచించారు. ఉపాధ్యాయులు దేశ నిర్మాతలు గా ఎంతో మంది విద్యార్థుల జీవితాలని తీర్చి దిద్దుతున్నారని ప్రధాన ఉపాధ్యాయుడు కుమార స్వామి తెలిపారు. గురు స్థానంలో ఉన్న ఉపాధ్యాయులను గౌరవించడం విద్యార్థి ప్రథమ కర్తవ్యం అన్నారు. గురువును గౌరవించని వారు భవిష్యత్తులో కష్టాలను ఎదుర్కోవలసి వస్తుందని ఉపాధ్యాయులు సూచించారు. ప్రపంచంలో ఒక వ్యక్తి ఏ స్థాయిలో ఎదిగిన అది ఉపాధ్యాయుడి యొక్క ఘనత అని వారు తెలిపారు బామన్ నాయక్ క్రీడా ఫౌండేషన్ పెద పిల్లలను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లడానికి ఎన్నొ కార్యక్రమాలు చేపడుతుందని నిర్వహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ, రవికుమార్ గంగకుమార్ ,,రవి చంద్ర,శైలజ, గీత,



లక్ష్మి, గోవర్ధన్ బండి రాజులు,లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముంబాజీపేట తాండాలో ఘనంగా సంత్ రామారావు మహారాజ్ 90వ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్

లింగంపేట్ మండలం లోని ముంబాజీపేట తాండాలో బంజారాల గురువు శ్రీ శ్రీ సంత్ రామారావు మహారాజ్ 90వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు తాండా నాయకులు తెలిపారు.ఈ వేడుకలో తాండా వాసులు మాట్లాడుతూ.రామారావు మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండా పెద్దలు బలరాం నాయక్, అనస్రావ్ నాయక్, కార్బరి సామ్లు నాయక్, చందర్, జరుపుల దశరథ్ నాయక్, బి. దేవి సింగ్, బి. దుర్గాదాస్, బి. సామ్లు, జి. ప్రకాష్, బి. నరేష్ నాయక్, గుడి పూజారి వెంకట్రాం తో పాటు తాండాలోని చిన్నలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకై సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సీజనల్ వ్యాధుల నివారణ కొరకు బుధవారం నాడు సబ్ కలెక్టర్ బాన్సువాడ ఎంపీడీవో కార్యాలయం లో డిప్యూటీ డిఎంఎన్ హెచ్ ఓ డివిజన్లోని అన్ని మండలాల వైద్య అధికారులు ఎంపీడీవోలు, ఎంపీ ఓ లు, ఎంఈఓ లు, కమిషనర్ లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఈ క్రింది సూచనలు ఇవ్వడం జరిగింది. 1. మురికి నీరు నిల్వ ఉండకుండా చూడడం. 2. దోమల నివారణకు చర్యలు తీసుకోవడం. 3. డ్రైనేజీల నిర్వహణ చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహించడం. 4. శుద్ధమైన త్రాగునీరు బ్లీచింగ్ పౌడర్ సరిగా కలపడం క్లోరినేషన్ వాటర్. 5. పాగింగ్ మిషన్ల ద్వారా దోమల మందు స్ప్రే చేయుట. 6. పాఠశాలలలో ,హాస్టల్స్ లలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛమైన తాగునీరు పరిశుభ్రత గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. 6. డెంగ్యూ వ్యాధికి వ్యాక్సిన్ లేదు కాబట్టి నివారణ ఒక్కటే మార్గం అందుకని అధికారులు ప్రజలు సైతం డెంగ్యూ వ్యాధి గురించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల సంబంధిత అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## గౌతమి, నయన్ లను ప్రశంసించిన జెసిఐ ఇందూర్ జాతీయ అధ్యక్షుడు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జె సి ఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి పెండోటికి, జోన్ అధికారి నయన్ లను జాతీయ అధ్యక్షుడు పిన్ తో సత్కరించారు. సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా జాతీయ అధ్యక్షుడు అంకుర్ జున్జున్వాల జోన్ 12 అధికారులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు.జె సి ఐ ఇందూర్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల వీడియోలను చూసి అభినందిస్తూ అధ్యక్షురాలు గౌతమి పెండోటికి, జోన్ అధికారి నయన్ లను జాతీయ అధ్యక్షుడు పిన్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ 12 అధ్యక్షుడు చతుర్వేది వుటుకూరు, జాతీయ కోఆర్డినేటర్ బంటు కిరణ్, జోన్ అధికారులు, జయంత్ శెట్టి, రామకృష్ణ, ఇందూర్ పూర్వ అధ్యక్షుడు చంద్రశేఖర్ పెండోటి, జోన్ 12 క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించిన హౌసింగ్ డిప్యూటీ ఈఈ సుభాష్



టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్

భిక్కనూరు మండలం ర్యాగట్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను గురువారం హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ సుభాష్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు. లబ్ధిదారు లుతక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఏ ఈ .లహరి, గ్రామపంచాయతీ ఈవో సౌజన్య, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ముత్యాలమ్మ ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని బాగిర్తి పల్లి గ్రామంలో ఈనెల 13న ఆదివారం ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహించే విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు హాజరుకావాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్య గారి నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ సంతోష్ కుమార్, రాజం, అశోక్, మధు, యశ్వంత్, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-07-2025)12_times of varha main (13-2).qxd 7/11/2025 6:56 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# లక్ష మందితో సీఎం సభ ఏర్పాటు..

## నూతన రేషన్ కార్డు పంపిణీకి 14న సీఎం తిరుమలగిరి కి రాక

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు కదిరి రావాలి

## ఎమ్మెల్యే మందుల సామేలు వెల్లడి...

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన)





తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి, మద్దిరాల,, నూతనకల్ పలు మండలాలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ తుంగ తుర్తి ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులతో ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముంబరంగ తిరుమలగిరిలో సభ ఏర్పాటు చేయుచున్నామని జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆదేశం అనుసారం రాష్ట్రంలోని వివిధ శాఖల మంత్రులు మన నియోజకవర్గానికి రావడం జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయుటకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జన సమీకరణ చేసి ప్రతి మండలానికి పదివేల నుండి 15వేల కార్యకర్తలను తీసుకు రావాలని అత్యధి కంగా తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పది సంవత్సరాలు పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వలేక పోయినా సందర్భంగా మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా రైతు ప్రభుత్వంగా నిలిపే విధంగా మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు సహచర మంత్రులు కలిసి రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యాన్ని ఇవ్వడంతో ఈరోజు పేద ప్రజలు కడుపునిండా అన్నం తినడం చూస్తున్నమన్నారు. పే ద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంగా ఇందిరమ్మ ఇళ్లను కూడా పేద ప్రజలకు ఐదు లక్షల ఉచిత ఇంటి నిర్మాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళా సంఘాలకు ఇవ్వడం ఇది మొదటిసారి కాంగ్రెస్ ప్రభుత్వమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర రైతు కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కోసం అహర్నిశలు కృషి చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సహచర మంత్రులు అన్ని రంగాలను అభివృద్ధి చేయుటకు అన్ని ప్రాంతాలను అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ అధిక నిధులను తేవడానికి సంక్షేమ కార్యక్రమాలను నెలకొల్పడానికి ముందు వరుసలో మన తెలంగాణ ప్రభుత్వం ఉందని వారు తెలిపారు. కావున ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఐ కమాండ్ చెప్పిన విధంగా నడుచుకొని పార్టీని అభివృద్ధి చేస్తూ ఐకమత్యంతో మెలగాలని వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింత కుంట్ల వెంకన్న.డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సంజీవ, రేగటి రవి జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని ఎక్కకుంట తాండ లో గురువారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మదన్మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ గాంధారి మండల యూత్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మదన్, రమేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గాంధారిలో వాహనాల తనిఖీ

## పెండింగ్ చలాన్ల వసూలు, ఉల్లంఘనదారులకు జరిమానా : ఏఎస్ఐ ప్రకాష్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని హెచ్పి పెట్రోల్ పంప్ వద్ద ప్రధాన రహదారిపై గురువారం రోజు పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) ప్రకాష్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకతను ఆయన చెప్పారు. వాహనదారుల వద్ద ఏమైనా పాత పెనాల్టీ చలాన్లు ఉన్నాయో లేదో తనిఖీ చేసి, వాటిని అక్కడికక్కడే కట్టించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన

## కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తనయుడు గంప శశాంక్



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచేపల్లి అశోక్, రవి యొక్క తండ్రి భూమయ్య అనారోగ్యంతో మరణించడంతో పార్టీ సీనియర్ కార్యకర్త అయినటువంటి మన్నె బాలకృష్ణ యొక్క తల్లి మన్నె ప్రమీల, మరియు పెద్దోళ్ల వెంకట్ తల్లి దుబ్బవ్వ అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి తన వంతుగా ఆర్థిక సాయం అందజేసి, కాచాపూర్ గ్రామం చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త మోతేసంతోష్ రెడ్డి, అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయ గౌడ్, ఈర స్వామి, వడ్ల శ్రీనివాస్, బగ్గరి స్వామి, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురు పౌర్ణమి దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని గ్రామ వీక్లీ మార్కెట్ రోడ్లో ఉన్న శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయంలో శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి విశేష కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 8 గంటలకు: గణపతి పూజ, స్వామివారికి అభిషేకం. ఉదయం 9 గంటలకు: దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకం. ఉదయం 10 గంటలకు: అలంకార సేవ, స్తోత్ర పారాయణం.ఉదయం 11 గంటలకు: ఉత్తర పూజ, నైవేద్యం, నీరాజనం, మంత్రపుష్పం. మధ్యాహ్నం 12:15 గంటలకు: మహా అన్న ప్రసాదం, అన్నదాన భోజన కార్యక్రమం.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఆలయ అర్చకులు పురోహితులు, కులకర్ణి హర్షవర్ధన శర్మ, ప్రజలందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేశారు.

# విజయవాడలో శ్రీ హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతులు

## శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహారాజ్ని దర్శించుకున్న

## బాన్సువాడ విభాగం ప్రతినిధులు....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గురు పౌర్ణమి సందర్భంగా అఖిలభారత శ్రీ హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహారాజ్ గారిని విజయవాడ ఆశ్రమంలో బుధవారం నాడు కలిసి గురువుగారి ఆశీర్వాదం తీసుకున్న బాన్సువాడ విభాగం శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి తాజా మాజీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాలకుర్తి దత్తు స్వామి తో పాటు శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ మండల విభాగం ప్రతినిధులు గుణ్కుల్ కొన్యాల శ్రీనివాస్ రెడ్డి స్వామి, గోకన్ శంకర్ గౌడ్ స్వామి (ఆర్టీసీ), కలవరాల గోపికృష్ణ గౌడ్ స్వామి (ఆర్టీసీ), తులసి రామ్ మారుతి స్వామి (ఆర్టీసీ) తోపాటు తదితరులు పాల్గొన్నారులి.

# గురు పౌర్ణమి వేడుకల్లో సతీ సమేతంగా పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గురుపౌర్ణమి సందర్భంగా సతీ సమేతంగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండలం నెమ్లి సాయిబాబా ఆలయం,కల్కి చెరువు వద్ద సాయిబాబా ఆలయం, బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు.శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం గురువులు, శారద ఉపాసకులు శ్రీ శ్రీ శ్రీ మంగళ గిరి నరసింహ మూర్తి ( చేర్యాల స్వామీజీ ) ఆశీర్వాదం తీసుకున్న పోచారం . ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు. తదితరులు, పాల్గొన్నారు.

# అంగనవాడి నిర్మాణానికి శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నరసింహపురం గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్స్ తో నూతన గ్రామ అంగన్వాడీ నూతన నిర్మాణానికి 12 లక్షల రూపాయల నిధులతో నూతన అంగన్వాడీ పాఠశాలను చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ చైర్మన్ మదుపల్లి భాస్కర్,మండల అధ్యక్షులు నన్నక శ్రీనివాసరావు చేతుల మీదగా ముగ్గులు పోసి ఘనంగా శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు కన్నెబోయిన గోపి,సూపర్వైజర్ విజయలక్ష్మి,ఏయి రఘు,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,బందెల నాగర్జున, నన్నక రాంబాబు,దొడ్డ అచ్చయ్య,దొడ్డ రమణ, సిద్ధార్థ,కర్రీ వెంకటేశ్వర్లు,వెంకట్రావు,మట్టి అంజి,అంగన్వాడీ టీచ్చర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం సోమేశ్వర్ పాఠశాల లో విద్యార్థులకు ధాత పోచారం సురేందర్ రెడ్డి



తరపున నాయకులు మహేందర్రెడ్డిస్కూల్ బ్యాగులు, నోట్బుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యారులను క్రమం బడికి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశం,నాయిని మొగు లయ్యా, భీమా గంగారం, గులేపల్లి మొగులయ్యా, గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింలు, రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్భీ మరాము, ఉపాధ్యాయురాలు ప్రసన్న జ్యోతి, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

# విజేత సూపర్ మార్కెట్ 150వ స్టోర్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్పల్లి

శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన విజేత సూపర్ మార్కెట్ 150 వ స్టోర్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య సూపర్ మార్కెట్ భవన యజమానులు పురం గోపికృష్ణ, మాజీ సర్పంచ్ రాజశేఖర్ లను అభినందించి, శాలువాలతో సత్కరించి, మిఠాయి తినిపించారు. సూపర్ మార్కెట్ యాజమాన్యం, భవన యజమానులు కలిసి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి బుద్ధుడి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిధిలో సూపర్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. విజేత సూపర్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ చౌదరి మాట్లాడుతూ 1999లో ప్రారంభించిన విజేత సూపర్ మార్కెట్ ఒక బ్రాండ్ గా నిలిచిందని, 25 ఏళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నదని చెప్పారు. ఇప్పుడు శంకర్పల్లిలో ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని కోరారు. అన్ని జిల్లాల్లో విస్తరిస్తామని, కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, స్టోర్ ల ఇంచార్జ్ బిజినెస్ హెడ్ హరికృష్ణ మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దండు రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రకాష్, నాయకులు బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్



అధ్యక్షుడు సలీం తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

. (పోతరాజు వెంకన్న)



మండల కేంద్రంలో ఈరోజు గురుపూర్ణిమ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ బిల్డింగ్ లో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది... ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గారు హాజరయ్యారు... ఈ సందర్భంగా సంకినేని గారు రిటైర్డ్ ఉపాధ్యాయులు పాలవరపు సంతోష్, కాసం మల్లయ్య, ఓరుగంటి అంతయ్య, మిట్టగడపు పురుషోత్తం, దుగ్యాల మాధవరావు, మరియు గురుస్వాములు ప్రతాప్, నరేందర్, స్వర్గం సత్యనారాయణ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరిగే కార్యక్రమం గురు పూజోత్సవ కార్యక్రమం. అన్ని రంగాలలో ఉన్న గురువులను ప్రతి శిష్యుడు సన్మానించుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. మనకు జ్ఞానాన్ని జీవన విలువలను బోధించిన గురువులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల బంగారు రాజు, కూర శంకర్, చాడా మంజుల రెడ్డి, జిల్లా నాయకులు గాజుల మహేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతం సాగర్ యాదవ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ

న్యూ లక్ష్మీపురం గ్రామంలో పంచాయితీ ఆఫీస్ దగ్గర ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ ప్రజా పాలన ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుంది. బిల్లులు ఇప్పించే బాధ్యత మాది సొంత ఇంటి కల నెరవేర్చిన ప్రజా పాలన ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుందని మాట్లాడారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలో నిరుపేదలకు పూర్తిగా ఇల్లు లేని వారికి ఇచ్చినందుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరు కలిసి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ ని సన్మానం చేయటం జరిగింది .రచ్చ లక్ష్మయ్య సావిత్రి దంపతులు ఇంటికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి డేగల సురేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లెపొంగ రమేష్, పోతురాజు పురుషోత్తం యాదవ్ ,కోరుట్ల పద్మ ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ,రెండవ జోన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ అహ్మద్ ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవాలి

**జిల్లా కలెక్టర్ కు సిపిఎం విజ్ఞప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవాలని సిపిఎం జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు, నగర కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్మించిన మాతా శిశు ఆరోగ్య కేంద్రం 40 కోట్ల 50 లక్షలతో 2022 లోనే భవన నిర్మాణం పూర్తయినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా నిరుఉపయోగంలో ఉంటుందన్నారు. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని, పాత భవనంలోనే జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు ప్రసవాలు నిర్వహించటంతో అక్కడ సరైన సౌకర్యాలు లేక సరిపడా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వాళ్ళు ప్రసవం చేయించుకునే పరిస్థితి వస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ అనారోగ్యాలతో చేరిన వారికి సకాలంలో వైద్యం అందించి ఆపరేషన్లు చేయటంలో సరిపడా థియేటర్లు లేవని కారణంతో నెలల తరబడి రోగులకు వేచి ఉంచే పరిస్థితులు ఉన్నాయని, ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదే మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తే అందులోనే మహిళల ప్రసవాలను నిర్వహించటానికి సౌకర్యవంతంగా ఉండి పాత భవనంలో ఇతర అనారోగ్యాలతో చేరిన వారికి సకాలంలో వైద్యం అందించటానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నూతనంగా నిర్మించి వినియోగం లోకి తేలేకపోయినా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని వాడకంలోకి తేవాలని జిల్లా కేంద్ర ఆసుపత్రికి సరిపడా వైద్య సిబ్బందిని నియమించి పేద, మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పరిశీలించి తప్పకుండా మత శిశు ఆరోగ్యం కేంద్రాన్ని ప్రారంభించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో హుస్సేనీ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టీఎన్జీవో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి, సేవరత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ ముజీబ్ పుట్టిన రోజును పురస్కరించుకుని టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ అధ్యక్షతన ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఐడిఓసి టిఎన్జీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, జిల్లా సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, మారుతి, శివకుమార్, సునీల్, శ్రీవేణి, గీతారెడ్డి, మంగమ్మ,రాజేశ్వర్, శోభన్, ఉద్యోగులు తదితరులు హాజరై ముజీబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ కార్యకర్త..

**కుటుంబానికి అండగా నిలిచిన బీజేపీ నాయకులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం,జమ్లం గ్రామ బీజేపీ కార్యకర్త నాగార్జున బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆయన అంత్యక్రియలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని నాగార్జున కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగార్జున కుటుంబానికి అండగా నిలుస్తూ,అంత్యక్రియల నిమిత్తం రూ. 30,000 నగదు, ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ ముఖ్య నాయకులైన వడ్డీ మోహన్ రెడ్డి, కూరేళ్ల శ్రీధర్, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ తో పాటు గెంట శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, నర్సింలు, సాయి, వెంకటేష్, రాకేష్ గౌడ్, శ్రీను, ప్రేమ్ కుమార్ వంటి పలువురు మండల నాయకులు, కార్యకర్తలు, జమ్లం గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు. నాగార్జున అంత్యక్రియల కోసం సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, కందగట్ల రామ్ చందర్, మీకోసం సేవా సంస్థ నుండి రఘుపతి లక్ష్మయ్య, కూరెళ్ళ శ్రీధర్, మరియు మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ లకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోయంబత్తూర్ కు బయలుదేరు వెళ్లిన ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ లో జరిగే అగ్రిటెక్ ఎక్స్ షోలో పాల్గొనడానికి బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మేనేజర్ యూ న్యూస్ తో కలిసి కలిసి బయలుదేరి వెళ్లడం జరిగింది. అగ్రిటెక్ ఎక్స్ షో ద్వారా అనుభవాన్ని తెలుసుకొని భవిష్యత్తులో దానిని అమలు చేయడానికి ఎంతో దోహదపడుతుందని ఆయన గుర్తు చేశారు.

# సమాజాన్ని సన్మార్గంలో నడిపించే వారే నిజమైన గురువులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వార్థ చింతన స్వలాభాపేక్ష లేకుండా నిస్వార్థ బుద్ధితో తమ సర్వస్వాన్ని పరుల హితం కోసం అర్పించి జీవించే వారే నిజమైన గురువులని, అలాంటి గురువుల పవిత్రత, సంకల్పబలం వల్లే ధర్మము నిలబడి ఉంటుందని మదాసు స్వామి యాదవ్ వ్యాఖ్యానించారు. గురు పౌర్ణమి సందర్భంగా ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్ర వ్యవస్థాపకులు రామానంద రాయ్ ప్రభు దాస్ కు గురు సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ భక్తి తత్వాన్ని ప్రబోధిస్తూ సుమారు 100 గ్రామాలకు పైగాభాగవతము, భగవద్గీత ప్రచార ఉద్యమాన్ని విస్తరించి వేలాది మందికి జ్ఞాన ప్రబోధాన్ని అందిస్తున్న రామానంద రాయ్ ప్రభుదాస్ అత్యంత గౌరవనీయులని, వారి జీవితం మొత్తాన్ని భక్తి సిద్ధాంతం ప్రచారం కోసం అంకితమిచ్చారని, అటువంటి వ్యక్తిని గురు పౌర్ణమి సందర్భంగా సత్కరించుకునే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలం నుంచి ఇస్కాన్ కంఠేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో ఎన్నో విశేష కార్యక్రమాల ద్వారా వేలాదిమంది స్ఫూర్తి పొంది సమాజంలో భక్తి తన్మయత్వము పెరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, బలరాం ప్రభు, రాజ్ కుమార్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# పాతర్లపాడు గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గురు పౌర్ణమి వేడుకలు పాతర్లపాడు గ్రామంలో శ్రీ షిరిడి సాయినాథ్ మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవపేతంగా భక్తి ప్రపత్తులతో జరిగినది. ఉదయం నుండి బాబా వారికి గణపతి పూజ పుణ్యా వచనం, అభిషేక కార్యక్రమాలు ,పూజా కార్యక్రమం, మహాన్యాస రుద్రాభిషేకం, హెూమ పూజ, కాకడ హారతి, పూర్ణాహుతితో తీర్థ ప్రసాదాల వితరణతో కార్యక్రమాలు జరిగినాయి. అనంతరము అన్నదాన కార్యక్రమాన్ని చింతకాని ఎంపీడీవో శ్రీనివాస రావు ,చింతకాని తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రఘు , జయ కృష్ణ తదితర అధికారులు, గ్రామ ప్రజలు ,గ్రామ భక్తులు, సాయి భక్తులు ,ఇతర గ్రామాల ప్రజలు ,పాతర్లపాడు భక్త బృందం యొక్క కార్యక్రమంలో పాల్గొని గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన నారపోగు వెంకటేశ్వర్లు కు సుమారు 42,500/-, బూర గణేష్ కు సుమారు 17,500/-, మరియు కొత్తపల్లి మల్లయ్య కు చెందిన సుమారు 34,500/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, ఉపాధ్యక్షులు నారపోగు మల్లయ్య, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేగ్గళం పాండురంగ చారి, పోలూరి శ్రీనివాసరావు, తోటకూరి నాగేశ్వరరావు, ఆవుల బాబు, మాణికల వెంకటేశ్వర్లు, నర్సింగుల బిక్షమయ్య, కంచర్ల పూర్ణ, జక్కుల వెంకటేశ్వర్లు, నారపోగు అశోక్, చెట్టిపోగు నాగరాజు, కంచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో, పలు తాండ లలో పలు దేవాలయాల్లో గురు పౌర్ణమిని పురస్కరించుకుని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, గురువులు చూపిన మార్గంలోనే అందరూ నడుచుకోవాలని తెలిపారు. ఈ పవిత్ర దినోత్సవం సందర్భంగా భక్తులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 11-07-2025


# వీఆర్ఏ వారసులకు గ్రామ పరిపాలన అధికారిగా అవకాశం కల్పించాలి

## లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తాం

## వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరు రాములన్న డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వీఆర్ఏ వారసులకు గ్రామ పరిపాలన అధికారిగా అవకాశం కల్పించాలని వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరు రాములన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు వీఆర్ఏల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వీఆర్ఏ లు 84 రోజుల సుదీర్ఘ సమ్మె పోరాట ఫలితంగా జీవో 81, 85 జూలై 2013లో విడుదల చేశారన్నారు.కానీ ఎలక్షన్స్ రావడం అప్పుడున్న ప్రభుత్వం మారడం లాంటి పరిణామాలు జరిగి ప్రజా పాలన అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడం.. దరణిలో మార్పులు చేసి రెవిన్యూ వ్యవస్థ పటిష్ఠం చెయ్యాలని నిర్ణయం తీసుకుంటున్న సమయంలో 20 నెలలు గిచిపోతున్నాయన్నారు. అయినా చిరుద్యోగులైన 61o వారికి మాత్రం ఇంకా నియామక ఉత్తర్వులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు.జీవో 81/2023, 85/2023 వచ్చి 20 నెలలు గడుస్తున్నాయని, ప్రజా ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్నాయి. ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 తర్వాత ఆర్డర్లు ఇస్తారని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న 3797 కుటుంబాలు, అలాగే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండాలని, ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉగాదికి గ్రామ పరిపాలన అధికారి గతంలో సర్దుబాటు చేసిన వీఆర్వో, వీఆర్ఏ ల నుంచి గూగుల్ ఫాం లో ఆప్షన్స్ తీసుకోవడం జరిగిందన్నారు. ఆ కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఇప్పటివరకు దాదాపు 70 మంది వారసులు చనిపోవడం, వయో భారంతో దాదాపు 400 వరకు 61 నిండిన వీఆర్ఏలు మరణించాలన్నారు. ఆ ఖాళీ అయిన స్థానాల్లో వీఆర్ఏ 61o వారసులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరు రాములన్న గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, వీఆర్ఏ జిల్లా అధ్యక్షుడు ఇస్తరి గంగామల్లు,నిజామబాద్ డివిజన్ అధ్యక్షుడు గోధుమ మోహన్, బోధన్ డివిజన్ అధ్యక్షుడు కరుణాకర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# ఎడపల్లి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు..

## కన్నులపండువగా నిర్వహణ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి,జాన్కంపేట్ గ్రామాలలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం గురు పౌర్ణమి వేడుకలకు వేదికైంది.ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించారు.ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో పలువురు ఉపాధ్యాయులు, గ్రామ స్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పవిత్ర దినాన గురువుల ప్రాముఖ్యతను వక్తలు వివరించి చెప్పారు.గురువుల ఆశీస్సులతోనే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను చేరుకోగలరని, గురువు లను గౌరవించడం గొప్ప వరం అని వారు అన్నారు.ఈ సందర్భంగా ఎంతో మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యా యులను ఆలయ నిర్వాహకులు శాలువాలు, జ్ఞాపి కలతో సత్కరించారు.ఈ వేడుకల్లో భాగంగా, రెండు కాళ్ళు లేని ఒక మహిళ "కస్తూరి తిలకం" పాటకు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.ఆమెను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే జాన్కంపేట్ గ్రామ శివారులోని స్వయంభూ శివాలయంలోనూ గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాణాకలాన్‌లో గ్రామస్తుల సౌకర్యార్థం వారపు సంత ప్రారంభం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో గ్రామస్తులకు అండగా నిలిచేలా వారపు సంతను ప్రారంభించారు.ఇకపై ప్రతి గురువారం ఈ సంత నిర్వహించబడుతుందని గ్రామ యువకులు తెలిపారు. గ్రామ యువకులైన సూరకిరణ్, గెంటే శ్రీనివాస్,ఆకుల సురేష్, బిళ్ళఅనిల్, గుండా శ్రీనివాస్, లడ్డు దేవెందర్ తదితరుల చొరవతో ఈమార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ వారపు సంతలో ఆకుకూరలు, కూరగాయలతో పాటు నిత్యావసర సరుకులు కూడా లభ్యమయ్యేలా దుకాణాలు పెట్టారు.ఈ మార్కెట్ ఏర్పాటుతో గ్రామస్తులు తమ రోజువారీ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం తప్పిందని గ్రామంలోనే అన్ని అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# యజమానులకు నోటీసులు జారీ చేయాలి

## ఖమ్మం డిపిఓ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామపంచాయతీ చింతకాని మండలంలో ఫోన్ ఇన్ కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ప్రవేట్ ఖాళీ స్థలములో చెత్తను తొలగించమని సదరు యజమానులకు నోటీసులు జారీ చేయాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తున్న ఖమ్మం డిపిఓ ఆశాలత.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు


టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మత్కేపల్లి గ్రామానికి చెందిన నర్సంశెట్టి పద్మావతి 60,000,కాలంగి సైదులు37, 500, నాగంటి కళ్యాణి 35,500, చిర్రా అచ్చమ్మ 27,500, ఎరుకల ప్రమీల 27,000,బొల్లి కొండ అనసూర్య 26,500, పగడాల వీరబాబు 18,000,వంగ వెంకటలక్ష్మి 15,000 చింతకాని కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

కార్యక్రమంలో చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ,చింతకాని మండలం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వర రావు ,మండల ఉపాధ్యక్షుడు బోల్లకొండ రామారావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్ ,నర్సంశెట్టి శ్రీనివాసరావు బండి ఉపేందర్ గోద వెంకన్న ,సంకెళ్ల పాపారావు,బొల్లి కొండ మధు,అనుగోజు బ్రహ్మచారి, ఎరుకుల నాగేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లిలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురుపౌర్ణమి వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ,రాజేందర్లను లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న అద్భుతమైన సేవలను, వారి పాత్రను కొనియాడుతూ ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.తమ పట్ల చూపిన గౌరవానికి సన్మానం పొందిన ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పుష్ప, కార్యదర్శి మెర్సీతో పాటు కదం ప్రకాష్, గంగారెడ్డి, బంజ శంకర్,మనోజ్ వంటి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సంఘం నూతన కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షునిగా మోచర్ల. సూర్యప్రకాష్ ,జయరాజు(చిన్న మండవ), ప్రధాన కార్యదర్శిగా భహాటం. ఫణిరాజు (నాగుల వంచ), ఉపాధ్యక్షులుగా రామా రావు (నాగిలిగొండ), సహాయ కార్య దర్శిగా కందిమళ్ళ. బుచ్చిబాబు (నాగుల వంచ), కోశాది, కారిగా నాగేశ్వర రావు (రామకృష్ణాపురం) లతో పాటు మరో ఏడుగురు సభ్యులతో నూతన కమిటీని 17 గ్రామాల నుండి వచ్చిన పంచాయతీ సిబ్బంది సహకారంతో ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.అంతకు ముందు మండల కేంద్రంలో జరిగిన సమ్మెలో,ర్యాలీలో జిల్లా అధ్యక్షులు అమర్లపూడి. అప్పా రావు తో పాటు 17 గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. నాగిలిగొండ వర్కర్ కోటి అనారోగ్యం తో భాధ పడుతున్న విషయం తెలుసుకొనివెళ్లి పరామర్శించడం జరిగింది.

# ఘనంగా అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ జన్మదిన వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బాచుపల్లి లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శంకరుని సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అవోపా కమిటీ సభ్యులు శంకర్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి లోని డిజైర్ సొసైటీ వారి అనాధ ఆశ్రమంలో సుమారు 100 మంది పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన శంకర్ కు పిల్లలు అనాధ ఆశ్రమ నిర్వాహకులు, అవోపా మహిళా కమిటీ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్ట రవికుమార్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప , జోన్ సెక్రెటరీ రఘువంశి మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ సభ్యులు పవన్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు...

# గురు పౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి, భరత్ నగర్ కాలనీ లోని శ్రీ సాయి అయ్యప్ప దేవ స్థానం కమిటీ సభ్యులు వర్రే నాగ రాజు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజక వర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , భోగాది వెంకటేశ్వరరావు, పోలె బోయిన శ్రీనివాస్ , అడబాల షణ్ముఖ ,పులగం సుబ్బు , దేవస్థానం కమిటీ సభ్యులు రామోహన్ రావు, అనిల్, రాంప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# ఆలయ కమిటీలకు బోనాల చెక్కులు పంపిణి

## బండి రమేష్ తో కలసి పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రముఖ నటి విజయశాంతి..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలు అని ఈ పండుగ జరుపుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ప్రముఖ నటి విజయశాంతి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం విజయశాంతి టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయాల వద్ద సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం విడుదల చేసిన చెక్కులను సంబంధిత ఆలయ కమిటీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో తొలి పండుగ బోనాలని వీటిని నిర్వాణ కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# మానసిక వేదనకు గురై ఒకరు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త, బిక్కనూరు:



మానసిక వేదనకు గురై ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం బిక్కనూర్ మండల ంలోని బస్వాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై దత్తాత్రిగౌడ్ చెప్పిన కథనం ప్రకారం.. బస్వాపూర్ గ్రామానికి చెందిన కందూరి మల్లయ్య (55) కుటుంబ సమస్యల వల్ల మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం సేవించి వచ్చి భార్య పిల్లలతో గొడవ పడుతూ ఉండేవాడని అలాగే బుధవారం రాత్రి కూడా మద్యం సేవించి వచ్చి కుటుంబ కలాలతో మానసిక వేదన గురై గురువారం ఉదయం ఇంటి వెనకాల స్లాబుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని బిక్కనూర్ ఎస్సై దత్తాత్రి గౌడ్ తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
11-07-2025



# కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలి..జాన్ వెస్లీ**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



నిమ్స్ లో చికిత్స పొందుతున్న కుకట్ పల్లి కల్తీ కల్లు బాధితులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ కల్తీ కల్లు తాగి ఇంత మంది ఆసుపత్రి బారిన పడడానికి ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంమే కారణం అన్నారు. కల్తీ కల్లు అమ్ముతున్న వారిపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొన్న సిగాచి ఘటనలో 40 మందికి పైగా మృతిచెందారు. ఇప్పుడు కల్తీ కల్లు కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ అన్ని ఘటనలో అధికారుల నిర్లక్ష్యం కన పడుతోందన్నారు.కల్తీ కల్లు ఘటనలో దాదాపు వెయ్యి మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఆసుపత్రికి రాకుండా ఇంకా చాలా మంది ఇంట్లోనే ఇబ్బందులు పడుతున్నారు. అనధికారికంగా ఆరుగురు కంటే ఎక్కువే మరణించినట్టు వార్తలు వినిపిస్తున్నాయని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేయించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. కల్లు కాంపౌండ్ యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి తెలంగాణ రాష్ట్రంలో మన పునరావతం కాకుండా చూడాలని డ్రగ్స్, గంజాయి లతో పాటు కల్తీ కల్లును నిషేధించాలి అని మాట్లాడారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పాలడుగు భాస్కర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డిజి నరసింహారావు, సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాముల నాయక్, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, ఆర్.సంతోష్, కిరణ్, పవన్,కె. విజయ్, ధర్మారావు, విజయ, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# “పవిత్రమైన గీతవృత్తికి కళంకం తెచ్చే నకిలీ కల్లు వ్యాపారుల పనిపట్టాలి”

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



గీత కార్మికుల ముసుగులో నకిలీలు కల్లు దందాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారు పేద మధ్యతరగతి ప్రజల కు కల్తీ కల్లు విక్రయిస్తూ జీవితాలతో ఆడుకుంటున్నారు . ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేటు , డైజోఫాం ,సిట్రస్ యాసిడ్ లాంటి రసాయనాలను నగర శివారు పారిశ్రామిక వాడలలోని కొన్ని పరిశ్రమల నుంచి చాటుగా కొనుగోలు చేసి కల్తీ కల్లు తయారీకి ఉపయోగిస్తున్నారు . ఈ దందాలు తెలిసి కూడా సంబంధిత అధికారులు లంచాలకు మరిగి ఈ కల్తీ వ్యాపారాన్ని నిర్మూలించకపోవడంతో ఎన్నో కుటుంబాలు అనారోగ్యాలు బారిన పడి ఆర్థికంగా చితికి పోతున్నాయి . ఇప్పటికైనా నకిలీ గీత కార్మికుల ఆగడాలను అరికట్టకపోతే మునుముందు మరెన్నో ఘోరాలను చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నకిలీ గీత కార్మికుల కు తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే పరీక్షలు పెట్టి అనర్హుల కల్లు దుకాణం లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.అర్హులైన గీత కార్మికులను గుర్తించి వారికి దుకాణం లైసెన్సులు మంజూరు చేయాలని కోరుతున్నాము . మాయదారి కల్లు మాఫియా నిర్వహిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసు కోవాలని కోరుతున్నాం.పవిత్రమైన గీత వృత్తికి కళంకం తీసుకొస్తున్న వారి ఆటలు సాగకుండా గట్టి చర్యలు తీసు కోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. హైద రాబాద్ అడ్డగా కల్లు మాఫియా నిర్వహిస్తూ ప్రమాద కరమైన రసాయనాలను మన తెలుగు రాష్ట్రాల్లో నే కాకుండా మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ , రాజస్థాన్ మరికొన్ని రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. ఇలాంటి దుర్మార్గమైన వ్యాపారాలు నిర్వ హిస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం..శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య..

# ఎడపల్లిలో విషాదం...

**ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య...**






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ఆర్థిక సమస్యల కారణంగా మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు.ఎడపల్లి గ్రామానికి చెందిన జడల భూమయ్య గురువారం పులి చెరువు వద్ద ఓ చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.భూమయ్య భార్య జడల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,తమ పిల్లల వివాహాల నిమిత్తం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది.ఈఅప్పుల భారమే తన భర్త ఆత్మహత్యకు కారణమని ఆమె పేర్కొన్నారు.జడల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు.మృతుడు భూమయ్య మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో ఎడపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కల్తీ కల్లు బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి..

**భాధితులను పరామర్శించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కల్తీ కల్లు తాగి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు పరామర్శించారు, సంఘటనకు సంబంధించిన అంశాలను బాధితుల పక్షాన బిజెపి అధిష్టానానికి కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు వివరించారు. ఆసుపత్రిలో బాధితులకు అందుతున్న వైద్యంపై రామచంద్రారావు ఆరా తీశారు, అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా రామచంద్రారావు మాట్లాడుతూ రోజువారి కూలిపని చేసుకొనే వారు ఇలా కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురవ్వడం బాధాకరమని అన్నారు, వీరందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలిని.. ఇప్పటికే కల్తీకల్లు వల్ల ముగ్గురు చనిపోయారని సమాచారం ఉన్నట్టు తెలుస్తోంది, ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం ఇక్కడచాలా స్పష్టంగా కనిపిస్తోందని అయిన ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని.., బాధితులందరికీ మెరుగైన వైద్యం ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా అందించాలని అదేవిధంగా సమగ్ర విచారణ జరిపి ఇందుకు కారణమైన వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఒబిసి మోర్చా సభ్యులు ఆనంద్ గౌడ్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి,కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు గురుప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు...

# వివేకానంద నగర్ శ్రీ షిరిడి సాయినాద ఆలయం లో గురుపౌర్ణమి వేడుకలు..

**ముఖ్య అతిథిలుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, రాజేశ్వర్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన శ్రీ షిరిడి సాయినాద మందిరం 28వ వార్షికోత్సవం, ఆషాఢ మాస గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజేందర్ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ "శ్రీ షిరిడి సాయినాథుడు విశ్వాసం, సహనం, సేవ అనే మూడు మూల్యాలతో సమాజానికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. గురు పౌర్ణమి రోజు గురువుల పట్ల కృతజ్ఞతలు తెలియజేసే పవిత్ర దినంగా భక్తి, ఆధ్యాత్మికత కలగలిసేలా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు,ప్రముకులు, సాయి బాబ భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించారు..

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎంపీడీవో, ఎంపీఓలతో సమీక్ష సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత ఎంపీడీవోలు, ఎంపీ ఓ లతో బుధవారం నాడు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఆటంకాలు ఎదురుగా కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏవైనా ఎదురైతేతనదృష్టికితీసుకువస్తేపరిష్కరించేందుకు కృషి చేస్తానని సూచించారు. బాన్సువాడ డివిజన్ పరిధిలో ఆసక్తి ,అర్హత కలిగిన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని 11 మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓ లు, సంబంధిత అధికారులు, కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# నరకప్రాయంగా కాలనీ రోడ్లు

**బీ బురదమయం అయిన వీధులు**

**బీ అవస్థలు పడుతున్న కాలనీవాసులు**





టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని ఎస్ మార్ట్ పక్కన ఉన్న శ్రీరామ్ కాలనీ వాసులు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి వెంట స్ట్రెయిట్‌గా సీసీ రోడ్డును నిర్మించిన ప్పటికీ, కాలనీ లోపలికి వెళ్లే దారుల్లో సీసీ నిర్మాణం చేపట్టక పోవడంతో స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణం తర్వాత సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీ అంతా జలమయంగా మారింది. వర్షపు నీరు నిలిచిపోయి బురదమయంగా మారిన వీధుల్లో తమ ఇళ్లకు వెళ్లాలంటే కాలనీ వాసులు జంకుతున్నారు. ముఖ్యంగా, నిలిచిపోయిన నీటి కారణంగా పురుగులు, పాములు వస్తాయని భయపడుతున్నారు. దీనితో స్థానికులు అడుగు తీసి అడుగు వేయడానికి కూడా భయ పడుతున్నారు.నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి, కాలనీ లోపలి దారుల్లో కూడా సీసీ రోడ్లను నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోక్సో కేసులో నిందితునికి పదేండ్ల జైలు

మైనర్ బాలికపై హత్యాచారం చేసిన కేసులో నిందితుడైన అక్కినపల్లి వంశీధర్‌పై నేరం రుజువు కావడంతో కరీంనగర్ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డి వెంకటేష్ పదేండ్ల జైలుశిక్షతో పాటు ఆరు వేల రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వన్‌టౌన్ పరిధిలో పెంట కల్పన కూలీ పని చేసుకుంటూ తన ఇద్దరి కూతుర్లను చదివిస్తున్నారు. జూన్ 29, 2020న 9వ తరగతి చదువుతున్న తన రెండవ కూతురు కనిపించడం లేదని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొన్ని రోజుల తర్వాత కూతురు బస్‌స్టేషన్ నుండి ఫోన్ చేయగా కల్పన ఇంటికి తీసుకొని విషయం ఆరా తీయగా నన్ను రేకుర్తి చెందిన అక్కినపల్లి వంశీధర్ ఆటో డ్రైవర్ పరిచయం అయ్యాడని మాయ మాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి వాళ్ల ఇంటికి తీసుకొని వెళ్లి అత్యాచారం చేశాడని, పెళ్లి చేసుకోవాలని అడుగగా తనకు ఇంతకు ముందే పెళ్లి అయిందని బెదిరించి కరీంనగర్ బస్‌స్టేషన్‌లో వదిలి వెళ్లాడని చెప్పగా, వంశీధర్‌పై వన్‌టౌన్‌లో కల్పన ఫిర్యాదుచేసింది. సీఐ విజయ్‌కుమార్ కేసు విచారణ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంజాల కుమారస్వామి విచారించగా సాక్షాదారులను పరిశీలించిన నిందితుడైన అక్కినపల్లి వంశీధర్‌పై నేరం రుజువు కావటంతో పదేండ్ల జైలుశిక్ష విధిస్తూ కరీంనగర్ మొదటి అదనపు న్యాయమూర్తి వెంకటేష్ తీర్పు చెప్పారు.

# కాంగ్రెస్‌లో ‘వసూల్ రాజా’..! ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దందా

- నిరక్షరాసులే అతని టార్గెట్ !
- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దందాకు నాయ ప్లాన్!
- గతంలో బిఆర్ఎస్ పార్టీ కోవర్టుగా అతని పై ఆరోపణ!
- గత శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఫండ్ సైతం వదలేదని టాక్!
- తాజాగా ఇల్లు ఇప్పిస్తానని పైసలు వసూలు చేయడంతో దేహశుద్ధి చేసిన దళితులు!
- చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పై పెదవి విరుస్తున్న ప్రజలు!



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు కొంతమంది కాంగ్రెస్ నాయకులకు కనక వర్షం కురిపిస్తున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. నిరక్షరాసులైన పేదవారిని, దళితులను టార్గెట్ చేసి మరి ఇల్లు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి ఘటన చిన్నగూడూరు మండల కేంద్రంలో తాజాగా వెలుగు చూసింది. నిరక్షరాసులైన దళితునికి ఇల్లు ఇప్పిస్తానని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్? మాయమాటలు చెప్పి కొంత సొమ్ము వసూలు చేసి రేపు మాపు వస్తాది అంటూ మభ్య పెడుతుండడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు ఆ నాయకునికి దేహ శుద్ధి చేసినట్టు సమాచారం. ఇదే కాకుండా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ కోవర్టుగా మారి కాంగ్రెస్‌లో జరిగే అంతర్గత సమాచారాన్ని అంతా బిఆర్ఎస్ నాయకులకు చేరవేసేవారని అందుకు ప్రతిఫలంగా ఆతని తమ్మునికి సైతం డబుల్ బెడ్ రూమ్ ఇప్పిచ్చినట్టు ఇతనిపై అనేక ఆరోపణలు వస్తున్నాడంట గమనార్హం. అలాగే పార్టీ ఫాండ్ సైతం తానొక్కడే అనుభవించినట్టు ఆరోపణలు గుప్పమంటున్నాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 11-07-2025


## నాగార్జునసాగర్‌కు భారీగా వరద

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో నీటి ప్రాజెక్టులు కల కల లాడుతున్నాయి. దీంతో జూరాల, శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు ఒదులుతున్నారు. జూరాల నుంచి లక్షా 25వేల క్యూసెక్కుల పైగా వరద వస్తోంది. జూరాల ప్రాజెక్ట్ కు సంబంధించి14 గేట్లు ఎత్తి నీటిని దిగువకు ఒదులున్నారు. ఈ ప్రాజెక్ట్ కు 1 లక్ష 15 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. మరోవైపు అదే కంటే ఎక్కువగా 1 లక్షా 26 వేల 017 క్యూసెక్కుల ఔట్ ఫ్లోగా దిగువకు ఒదిలేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516. మీటర్లుగా ఉంది. ప్రస్తుత నీటిమట్టం..317.560 మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు (శతకోటి ఘనపుడగులు)గా ఉంది. ప్రెజెంట్ నీటి సామర్థ్యం 7.759 టీఎంసీలు (శతకోటి ఘనపుటడుగులు) గా ఉంది. జూరాల ఎగువ, దిగువ జల విద్యుత్ కేంద్రాలలో 11 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండింది. మూడు రేడియల్ క్రస్టు గేట్లు పది అడుగుల మేర ఎత్తి కిందికి ఒదులుతున్నారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో : 1,72,829 క్యూసెక్కులుగా ఉంది. ఔట్ ఫ్లో 1,48,625 గా ఉంది. శ్రీశైలం ప్రస్తుతం పూర్తిస్థాయి నీటిమట్టం: 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 882.70 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 215.8070 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం 202.9673గా టీఎంసీలుగా ఉంది. ఇక కుడి, ఎడమ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. సుంకేసుల జలాశయంకు కొనసాగుతున్న వరద ప్రవాహంఅటు శ్రీశైలం ఎగువ ప్రాజెక్టులు తుంగభద్రతో పాటు.. సుంకేసుల ప్రాజెక్టులు కూడా నిండటంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు నీటిని రిలీజ్ చేస్తున్నారు. సుంకేశుల ప్రాజెక్ట్ 13 గేట్లు ఎత్తారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కు 55 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో.. 51,402 క్యూసెక్కుల ఔట్ ఫ్లోగా ఉంది. పూర్తి ప్రాజెక్ట నీటి సామర్థ్యం 1.2 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం 0..608 టీఎంసీలుగా ఉంది. తుంగభద్ర, సుంకేశుల, జూరాల ఆపై శ్రీశైలం నుంచి నీటి విడుదలతో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పెరిగింది. సాగర్ కు ఎగువ నుంచి లక్షా 20వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. వరద నిలకడగా కొనసాగితే మరో వారం రోజుల్లో సాగర్ ప్రాజెక్టు నిండే అవకాశం ఉంది.

# నగరంగా మారనున్న భువనగిరి జిల్లా కేంద్రం

- రూ.1008.16 కోట్ల ప్రభుత్వ నిధులతో భువనగిరి నియోజకవర్గానికి మహర్దశ
- 75 ఫీట్ల రేడియస్‌లో అతి సుందరంగా జంక్షన్ గా మారనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా
- మాస్టర్ ప్లాన్ ప్రకారం అంబేద్కర్ చౌరస్తా నుండి బ్రహ్మంగారి గుడి వరకు 80 ఫీట్ల రోడ్డు వెడల్పు
- నల్గొండ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా, జమానా గూడెం చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా రోడ్డు వరకు విస్తరణ పనులు
- ప్రతి వార్డులలో హెచ్‌ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులు
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

నాలుగు దశాబ్దాలు అనంతరం చారిత్రాత్మక భువనగిరి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడంతో, భువనగిరి నియోజకవర్గానికి మహర్దశ సంతరించ నున్నది, జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణం అనధికాలంలోనే నగరం గా అభివృద్ధి చెంద నున్నదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నియోజకవర్గ కేంద్రమైన భువనగిరి పట్టణంలో వివిధ వార్డుల్లో హెచ్‌ఎండి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. గత పాలకుల పాలనలో భువనగిరి నియోజకవర్గం, నియోజకవర్గ కేంద్రమైన భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులు అభివృద్ధికి నోచు కోలేదని కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిశితంగా విమర్శించారు. భువనగిరి నియోజకవర్గం, నియోజకవర్గ కేంద్రమైన భువనగిరి పట్టణాన్ని నగరంగా మార్చేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో నియోజకవర్గ స్వరూ పంతో పాటు, భువనగిరి పట్టణం నగరంగా మారబో నున్నదని ఆయన ధీమా వ్యక్తపరిచారు. ఎన్నికల సమయంలో తాము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు భువనగిరి నియోజ కవర్గాన్ని, భువనగిరి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలు దఫాలుగా కలుస్తూ నిధులను మంజూరు చేయిం చుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ మేరకు తాను పారి అభ్యర్థి గా విజయం సాధించిన నాటి నుండి నిర్వ హించబడుతున్న ప్రజా పాలనలో తమ ముఖ్యమంత్రి ఈ ప్రాంత అభివృద్ధి కోసం రూ.19 కోట్లు ఎన్.ఆర్. ఇ.జి.ఎస్ విధులు, పంచా యతీ రాజ్ శాఖ నుండి సి ఆర్ ఆర్, ఏం ఆర్ ఈ రూ.56 కోట్లు, రోడ్డు భవనాల శాఖ నుండి రూ.36.59 కోట్లు, నీటి పారుదల శాఖ నుండి రూ. 500 కోట్లు, ట్రైబల్ వెల్ఫేర్ నుండి రూ.10 కోట్లు, అమృత్ పథకాల నుండి భువనగిరి మున్సిపాలిటీ రూ.25 కోట్లు, పోచంపల్లి మున్సిపాలిటీకి రూ. 12.50 కోట్లు, భువనగిరి ఫోర్ట్ అభివృద్ధికి రూ.58 కోట్లు, భువనగిరి పట్టణాభివృద్ధికి రూ.56.08 కోట్ల హెచ్‌ఎండిఏ నిధులు, భువనగిరి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రూ.29.64 కోట్లు, వైఐఆర్ఎస్ పథకం కింద రూ.200 కోట్లు, మహిళా శక్తి పథకం కింద రూ.5 కోట్లు, బాల సదన్ పథకం కింద రూ.94 లక్షలను రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. ఇలా తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే రూ. 1008.16 కోట్ల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సౌకర్యార్థం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామని వివరించారు.



కెసిఆర్ ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం

## మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర తెలంగాణ వాదాన్ని తెరపైకి తేవాలని టిఆర్ఎస్ కుట్ర

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేశారని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పట్టణంలోని వివిధ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా అనేక అభివృద్ధి పనులను ప్రారంభించారు. భువనగిరి నియోజకవర్గం తో పాటు పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు తలనంత కృషి చేస్తానని చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నాయకుడైన కెసిఆర్ అసెంబ్లీకి రాక కేటీఆర్, హరీష్ రావులతో మాట్లాడిస్తున్నాడని ఆయన ఆరోపించారు. కెసిఆర్ భవిష్యత్తులో అసెంబ్లీకి రాకపోతే తామే ఆయన ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ నిర్వహించి ప్రజలతో ఎన్నుకోబడిన తాము ప్రజల కోసం చర్చలు జరుపుతామని చామల వివరించారు. వారి ప్రభుత్వ హాయంలో కృష్ణా నికరజలాలపై తెలంగాణ ప్రజలకు తప్పుదోవ పట్టించే విధంగా కుట్రలు పన్నుతున్నాడని ఆయన ఆరోపించారు. కెసిఆర్ కుటుంబ మాయలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు పడకూడదని ఆయన ప్రజలతో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల పరిషత్ చైర్మన్ అరెస్ట్ అవీస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతన ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు కూర లక్ష్మయ్య, పిట్టల బాలరాజ్,, మైనార్టీ నాయకులు రఫీ, మజార్, ఆబద్‌అలీ, బెండ శ్రీకాంత్. వార్డుల మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేయండి

- ప్రజల భాగస్వామ్యంతో దేశం నుండి టి బి (క్షయ) వ్యాధిని అంతం చేయవచ్చు
- సీనియర్ బిజెపి నాయకులు, హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కే.నవజీవన్ రెడ్డి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి



13వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ నవజీవన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతున్న వైద్యాధికారులు



ప్రధానమంత్రి టీవీ ముక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు సిబ్బందితో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

ప్రధానమంత్రి టి బి ముక్త్ భారత్ అభియాన్ 2025 నాటికి భారతదేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశిష్టమైన దేశవ్యాప్త పిలుపునిచ్చారని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, హయత్ నగర్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్. నవజీవన్ రెడీ తెలిపారు. ప్రధానమంత్రి టి బి ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి (పి హెచ్ సి) లో ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్ల బృందంతో గురువారం నిర్వహించిన భారీ హెల్త్ క్యాంపును బిజెపి సీనియర్ నాయకులు, జిహెచ్ఎంసి కార్పొరేటర్ కే.నవసంజీవన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత అభియాన్ క్షయ వ్యాధి (టి బి) నిర్మూలన కోసం భారతదేశము నిర్వహిస్తున్న పోరాటాన్ని దేశవ్యాప్తంగా వేగవంతం చేయడానికి, మరియు 2025 నాటికి ఈ వ్యాధి ని నిర్మూలించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ విజయవంతం చేయాలని ఆయన ప్రజలతో కోరారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపులో పాల్గొన్న వ్యాధిగ్రస్తులకు నిత్యావసర వస్తువులు మందులు అందజేశారు. క్షయ వ్యాధి అనేది మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్ క్యూలోసిస్ వల్ల వస్తుందని, సాధారణంగా ఈ వ్యాధి ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని, ఈ వ్యాధిని నయం చేయవచ్చునని ఆయన అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గురు పౌర్ణమి గురువారం నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న సుమారు 200 మంది జిహెచ్ఎంసి కార్మికులు, ప్రజలను డాక్టర్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య పరీక్షల అనంతరం గుర్తించిన క్షయ (టి బి) వ్యాధిగ్రస్తులకు బి జె పి నాయకులు, జిహెచ్ఎంసి కార్పొరేటర్ కె.నవజీవన్ రెడ్డి 500 రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. అంతేగాక వారికి కావలసిన పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పౌష్టికాహారం అందించేందుకు ఆదేశించడం జరిగిందని ఆయన వివరించారు. ఇందులో భాగంగా వారికి బియ్యం నూనె తదితర నిత్యావసర వస్తువులను నవజీవన్ రెడ్డి ఉదారంగ అందజేశారు. ఈ వ్యాధి గాలి ద్వారా వ్యక్తి నుండి మరో వ్యక్తికి వేపి స్తుందని. అంతేగాక ఊపిరితిత్తులలో, దగ్గు కొన్నిసార్లు దగ్గినప్పుడు కఫం, రక్తం, చాతి నొప్పి, బలహీన పడటం, బరువు తగ్గడం, జ్వరం రాత్రిపూట చెమటలు పడటం మంచి లక్షణా లు గ్రహించినప్పుడు వెంటనే వారు వైద్యులకు సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ప్రజలతో కోరారు. ఈ హెల్త్ క్యాంపుకు హాజరైన వారికి, టిబి, డయాబెటిక్స్, బిపి, వంటి వంటి లక్షణాలు కలిగిన రోగులను నిషితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్యులు చికిత్సలను అందించడం జరిగింది. ఈ వైద్య క్యాంపులో జిల్లా వైద్యాధికారి పాపారావు డాక్టర్ షాహిదా , డాక్టర్ హరీష్, డాక్టర్ సోహైల్ నిజాముద్దీన్, ల్యాబ్ టెక్నీషియన్ సాగర్, వంశీ,. ఏఎన్ఎం లు వినోద, మంజుల, పార్వతి లతో పాటు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లపు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంధ మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కోటాకు ఆర్డినెన్స్

మొదటి పేజీ తరువాయి)..

సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని వారు తెలిపారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించామని, రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించినట్టు మంత్రులు తెలిపారు.

### కొత్త సంప్రదాయం

ఈసారి రాష్ట్ర మంత్రివర్గం కేబినేట్ భేటీలకు సంబంధించి కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించిందని, ఇప్పటివరకు జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్ష జరపాలని కేబినెట్ తీర్మానించిందన్నారు. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి ఇప్పటివరకు 18 కేబినెట్ సమావేశాలు జరిగాయని ఈరోజు 19వ సమావేశం జరిగిందని వారు తెలిపారు. గతంలో జరిగిన సమావేశాల్లో మొత్తం 327 అంశాలను చర్చించామని వాటిలో 321 అంశాలను కేబినెట్ ఆమోదించిందన్నారు. వాటి అమలు పురోగతిని శాఖలవారీగా అధికారులతో మంత్రివర్గం చర్చించిందన్నారు.

## కల్తీ కల్లుకు మరో ఇద్దరు బలి

మొదటి పేజీ తరువాయి)..

సర్దార్‌పటేల్ నగర్ దుకాణాల్లోని కల్లులో అల్ప్రాజోలం కలిపినట్టు కనుగొన్నారు. దీంతో నిర్వాహకులను అరెస్ట్ చేసి, దుకాణాల లైసెన్సులను రద్దు చేశారు. కాగా, కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన మరి కొందరు ఆస్పత్రులకు క్యూకడుతున్నారు. హైదరాబాద్, ఆల్విన్‌కాలనీ డివిజన్ సాయిచరణ్‌కాలనీలో అన్నదమ్ములు నీలారెడ్డి, మన్నెంరెడ్డి, సత్తిరెడ్డి గురువారం గాంధీ ఆస్పత్రిలో చేరారు. నీలారెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. అలాగే హైదర్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ, సుగుణ మ్మను గురువారం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సమగ్ర దర్యాప్తుకు హెచ్‌ఆర్సీ ఆదేశం : కల్తీకల్లు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఆగస్టు 20 లోగా నివేదిక ఇవ్వాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(హెచ్‌ఆర్సీ) రెవెన్యూ విభాగం (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్) ప్రిన్సిపల్ సెక్రటరీకి గురువారం ఆదేశించింది. రామారావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదుకు స్పందించి కేసు నమోదు చేసిన హెచ్‌ఆర్సీ ఈ మేరకు చర్యలు తీసుకుంది. మరోపక్క, కల్తీ కల్లు తాగి ఆస్పత్రిపాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సంబంధిత అధికారులను టెలీకాన్ఫరెన్స్ ద్వారా గురువారం ఆదేశించారు. ఈ సంఘటనకు బాధ్యులైనవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, ఘటనపై సమగ్ర నివేదికను అందించాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.

రెండ్రోజుల్లో డిశ్చార్జిలు : రాజనర్సింహ


కల్తీ కల్లు వల్ల అస్వస్థతకు గురైన వారంతా కోలుకుంటున్నారని, మరో రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతారని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని మంత్రి గురువారం పరామర్శించారు. అనంతరం మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. ఘటనపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కల్లు కాంపౌండ్లపై దాడులు జరుగుతాయని తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్ నేతల పరామర్శలు

కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్తీ కల్లు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి ఘటనలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కనపడు తోందని ఆరోపించారు. ఇక, నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్.. కల్లులో ఏ రకమైన రసా యనాలు కలిపారనే విషయాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక, కల్తీ కల్లు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడం బాధ్యతారాహిత్యమని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. కాగా, కల్తీ కల్లు ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో కల్లు కాంపౌండ్ల నిర్వాహకుల తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు ప్రైవేటు దుకాణదారులు ప్రభుత్వ దుకాణమంటూ బోర్డు పెట్టి దందా నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి డివిజన్‌లోని తాండ్రపాపరాయుడు విగ్రహం సమీపంలోని దుకాణానికి నిర్వాహకులు ప్రభుత్వ కల్లు దుకాణం బోర్డు పెట్టారు. అలాగే, మూసాపేట, జనతానగర్‌లో మరో దుకాణాన్ని కూడా ఇలాగే నడిపిస్తున్నారు.

## 2029 నాటికి 40 లక్షల హెచ్ఐవి మరణాలు

హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కోసం అమెరికా అనేక దేశాల్లో ఎన్నో కార్యక్రమాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. మూడు దశాబ్దాలుగా కొనసాగిస్తున్న ఈ చర్యలతో వ్యాధి బారిన పడి మరణిస్తున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గినట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే ఈ సాయాన్ని ట్రంప్ యంత్రాంగం ఇటీవల నిలిపివేయడం ఆందోళన కలిగిస్తోంది. హెచ్ఐవీ నిధులను పునరుద్ధరించకపోతే 2029 నాటికి 40 లక్షల ఎయిడ్స్ సంబంధిత మరణాలు , మరో 60 లక్షల హెచ్ఐవీ కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి ఎయిడ్స్ విభాగం హెచ్చరించింది. గత ఆరు నెలలుగా అమెరికా నిధులు నిలిపివేయడంతో సరఫరా చైన్ అస్థిరంగా మారిపోయిందని, ఆరోగ్య కేంద్రాలు మూతపడి వేలాది క్లినిక్‌లు సిబ్బంది లేకుండా ఖాళీగా మిగిలిపోయాయని పేర్కొంది. భౌగోళిక , రాజకీయ పరిస్థితులు , వాతావరణ మార్పులు, ఈ ముప్పును మరింత పెంచేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999